

మంజూరైన సహాయనిధిని చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు

మేడ్చల్‌కు చెందిన భాగమ్మ కుటుంబ సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

సీఎం సహాయనిధి పేదలకు వరం

మేడ్చల్, జూలై 20: మేడ్చల్ మున్సిపాలిటీ 17వ వార్డుకు చెందిన భాగమ్మకు రూ. 27 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సందీప్‌గౌడ్, మహేశ్ యాదవ్, నాగేశ్ ముదిరాజ్, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

● **మేడ్చల్ కలెక్టరేట్:** నాగారం మున్సిపాలిటీ 14వ వార్డుకు చెందిన ఖాసీంకు రూ. 25 వేల 500, 16వ వార్డుకు చెందిన వెంకన్నకు రూ. 16 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

కీసర: మండల పరిధి గోధుమకుంటలోని సాహితి హరహర ఎన్‌క్లేవ్‌కు ఎందిన పి. రవీందర్‌రెడ్డికి రూ.33వేలు, పూజకు రూ. 27,500వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి బాధితులకు శనివారం అందజేశారు. కార్యక్రమంలో గోధుమకుంట మాజీ సర్పంచ్ మహేందర్‌రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

● **మేడ్చల్ రూరల్:** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు శనివారం మున్సిపల్ కౌన్సిలర్లు పంపిణీ చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డుకు చెందిన ఎస్ రాజుకు రూ 60 వేలు, 13వ వార్డుకు చెందిన తేజశ్రీకి రూ 21 వేలు, 11వ వార్డుకు చెందిన సౌజన్యకు రూ 45 వేలు చెక్కులను మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిలర్లు జైపాల్‌రెడ్డి, హేమంత్‌రెడ్డి, బాల్‌రాజ్, మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నేత శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సురేందర్ గౌడ్, జీత్‌రెడ్డి, లబ్ధిదారులకు అందజేశారు.

● **నేరేడ్‌మెట్:** సీఎం సహాయనిధి పేదలకు వరం అనిమల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం వినాయకనగర్ డివిజన్ దీన్‌దయాల్‌నగర్‌లో నివాసం ఉంటున్న లావణ్య కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకుంది. వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ. 27,500 చెక్కును శనివారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి లబ్ధిదారుల కుటంబానికి తన కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి పరశురాంరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు తులసి సురేష్, డివిజన్ కార్యదర్శి బాలకృష్ణ గుప్త తదితరులు పాల్గొన్నారు.

రోజంతా ముసురే...

సాకేత్ కాలనీలో రోడ్లపై నిలిచిన వర్షపునీటిని తొలగిస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది

కాప్రా, జూలై 20: కాప్రా సర్కిల్‌లో శనివారం రోజంతా ఆకాశం మేఘావృతమై తేలిక పాటి జల్లులు కురిసాయి. అప్పుడప్పుడు ఓ మోస్తరుగా వర్షం కురియడంతో లోతట్టుగా ఉన్న ప్రాంతాల్లో వర్షపునీరు నిలిచింది. రోజంతా ముసురుతో సాధారణ జనజీవనానికి అంతరాయం ఏర్పడింది. ప్రజలు బయటకు వెళ్లలేకపోయారు. కాప్రా డివిజన్ సాకేత్ కాలనీ, సైనిక్‌పురి, హైటెన్షన్ లైన్ రోడ్డు, పలు ఇతర కాలనీల్లోని లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన వర్షపునీటిని జీహెచ్ఎంసీ సిబ్బంది ఎప్పటికప్పుడు తొలగించారు.

నాగారాన్ని మరింత అభివృద్ధి చేస్తాం..

మేడ్చల్ కలెక్టరేట్, జూలై 20: అందరి సహకారంతో నాగారాన్ని మరింత అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. చైర్మన్ అధ్యక్షతన శనివారం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. 20 వార్డుల్లో అభివృద్ధికి రూ. 3 కోట్ల 70 లక్షలతో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తదితర పనులకు కేటాయిస్తూ తీర్మానం చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్‌యాదవ్, కమిషనర్ రాజేందర్‌కుమార్, మేనేజర్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు, కో-ప్షన్ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, జూలై 20: భారీ వర్షాలు కురుస్తున్నందున నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. విదేశీపర్యటనలో ఉన్న ఎమ్మెల్యే ఏఎస్‌రావునగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ద్వారా నియోజకవర్గం ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సందేశం పంపించారు. ఎడతెరిపి లేని వర్షాల కారణంగా డ్రైనేజీలు పొంగే పరిస్థితి ఉందని, అత్యవసరమైతే తప్పా బయటకు రావద్దని సూచించారు. అధికారులు, యంత్రాంగం ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు పరిస్థితులను అంచనా వేస్తూ అలర్ట్‌గా ఉండాలని సూచించారు. అధికారులు హెల్ప్‌లైన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని, అవసరమైతే పునరావాస కేంద్రాలను కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

సమస్యలు పరిష్కరించాలి

మల్లాపూర్, జూలై 20 : మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో సమస్యలను పరిష్కరించాలంటూ శనివారం జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్‌ను కలిసి కార్పొరేటర్ జె. ప్రభుదాస్ వినతి పత్రం అందజేశారు.

అభివృద్ధికి నిధులు కేటాయించండి

జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ బన్నాల

ఉప్పల్, జూలై 20: డివిజన్‌లోని అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరుతూ చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ శనివారం జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను కోరారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. బీరప్పగడ్డ ప్రాంతంలో సీసీ రోడ్డు, చిలుకానగర్ గుట్టపై ఓపెన్ జిమ్, పిల్లల కోసం ఆటపరికరాలు, బ్యాంక్‌కాలనీ పార్కు ప్రహరీ, గేటు, తదితర సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. చిలుకానగర్‌లోని భావిని శుభ్రం చేసి, పరిసరాలు సుందరీకరించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు పరిశీలన

చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ డివిజన్‌లోని ఇందిరానగర్‌లో రూ.12 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను శనివారం పరిశీలించారు. కార్యక్రమంలో కాలనీవాసులు, నేతలు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు ధ్వంసం

శామీర్‌పేట, జూలై 20: అక్రమ రవాణా, బెల్ట్ షాపుల్లో పట్టుబడిన మద్యం బాటిల్స్‌ను పోలీసులు ధ్వంసం చేశారు. మొత్తం 63 కేసుల్లో పోలీసులు 690 లీటర్ల మద్యంను సీజ్ చేశారు. ఎక్సైజ్ అడిషనల్ సూపరింటెండెంట్ మాదవయ్య పర్యవేక్షణలో శనివారం శామీర్‌పేట సీఐ శ్రీనాథ్ ఆధ్వర్యంలో సిబ్బంది మద్యం బాటిల్స్‌ను ధ్వంసం చేశారు. కార్యక్రమంలో సీఐ శ్రీనాథ్, ఎస్ఐలు అనిత, హారిక, సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా, నా యొక్క క్లయింట్ శ్రీమతి డి.ప్రీతి గారికి షేర్ ఉన్నటువంటి స్థిరాస్తి ఫినిష్డ్ ఫ్లాట్ నెంబర్ 209 ఇన్ ఫస్ట్ ఫ్లోర్ ఇన్ బ్లాక్ ''ఏ'' పేరు ''కౌసల్య బ్లాక్'' ఆఫ్ ''వరుణ్ ఎన్‌క్లేవ్, విస్తీర్ణం 845.00 Sft. కామన్ ఏరియా కలిపి ఇన్ కవర్డ్ అండర్ సర్వే నెంబర్ 455/1 ఆఫ్ భవానీ నగర్, అండర్ కాప్రా మున్సిపాలిటీ, కాప్రా మండలం, రంగారెడ్డి జిల్లా, టుగెదర్ విత్ ప్రాపోర్షనేట్ అన్ డివైడెడ్ షేర్ ల్యాండ్ 20.00 చ.గజాలు లేక 23.40 చ.మీటర్స్. అవుట్ ఆఫ్ ల్యాండ్ విస్తీర్ణం 4356.00 చ.గజాలు లేక 3641.61 చ.మీటర్స్ (స్టిల్ట్ + 4 ఫ్లోర్). ఇట్టి స్థిరాస్తి నా యొక్క క్లయింట్‌కి వారసత్వంగా వచ్చినది. ఇట్టి స్థిరాస్తిని నా క్లయింట్ యొక్క తల్లిదండ్రులు మరియు అన్నగార్లు అయిన శ్రీ కాసుపటి @ వడ్డేమని కృష్ణ, శ్రీమతి వెలుపుకొండ మేరి మరియు శ్రీ రవితేజ వడ్డేమని గార్లు అమ్మడానికి ప్రయత్నం చేస్తున్నారు. కావున, వారిపై నా యొక్క క్లయింట్ సివిల్ దావా వేసినారు. అట్టి కేసు నెంబర్ O.S.No. 1128/2023, ఇట్టి కేసు 3rd అదనపు జూనియర్ సివిల్ జడ్జి హనుమకొండలో ఉన్నది. కావున, ఇట్టి స్థిరాస్తిని వారికి అమ్మడానికి ఎలాంటి హక్కు లేదు. కావున, ఇట్టి స్థిరాస్తిని ఎవరైనా కొన్నయెడల అది చెల్లనేరదు మరియు వారిపై చట్టరీత్యా చర్య తీసుకొనబడును.

SCHEDULE PROPERTY

All that the finished Flat No. 209 in First Floor in Block "A", Named as "KOUSALYA BLOCK" of "VARUN ENCLAVE", admeasuring 845.00 Sft., including Common area, covered under Sy.No. 455/1, together with Proportionate Undivided Share in the Land 20.00 Sq.yards or 23.40 Sq.mtrs., out of Land admeasuring 4356.00 Sq.yards or 3641.61 Sq.mtrs. (Stilt + 4 Floors), situated at Bhavani Nagar, under Kapra Municipality, Khapra Mandal, Ranga Reddy District. **BOUNDARIES:** East: Open to Sky, West: Flat No. 208, North: Opent to Sky, South: Corridor.

Sd/- MIRIYALA VENU, Advocate
Hanumakonda, **Cell: 8309310490.**

వనమహోత్సవానికి మొక్కలు సిద్ధం చేయాలి

జీపీ కార్యదర్శులతో మాట్లాడుతున్న ఎంపీడీవో గ్యామా

కీసర, జూలై 20: వనమహోత్సవానికి మొక్కలు సిద్ధం చేయాలని ఎంపీడీవో గ్యామా సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో కలిసి శనివారం వనమహోత్సవంపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో మొక్కలు నాటడానికి గుంతలను సిద్ధం చేయాలని సూచించారు. ప్రజలకు వన మహోత్సవంపై ప్రచారాన్ని నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కలుషిత ఆహారం పెడితే చట్టపరమైన చర్యలు

కృష్ణా హోటల్‌ను సీజ్ చేస్తున్న మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది

శామీర్‌పేట, జూలై 20: కలుషితమైన ఆహారం పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆర్.రేణుక హెచ్చరించారు. తూంకుంట రాజీవ్ రహదారిపై ఉన్న కృష్ణా హోటల్ బిర్యానీలో బొద్దింక వచ్చిందని వినియోగదారుడు శ్రీనివాస్‌రెడ్డి చేసిన ఫిర్యాదు మేరకు శనివారం హోటల్‌లో తనిఖీ చేశారు. నాణ్యత పాటించడం లేనందున హోటర్‌ను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు ప్రసన్న, మౌనిక, బిల్ కలెక్టర్ మన్నె కిష్టయ్య, జవాన్లు నరేశ్, ప్రవీణ్‌రెడ్డి, జగన్నాథ సిబ్బంది పాల్గొన్నారు.

వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మల్లాపూర్, జూలై 20 : రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలలోభాగంగా మల్లాపూర్ డివిజన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లో ఇంజినీరింగ్ అధికారులతో కలిసి శనివారం కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతు మరో రెండు రోజుల పాటు వర్షాలు ఉండం వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి సమస్యలు చోటు చేసుకున్న వెంటనే తనకు తెలియ జేయాలని కాలనీవాసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ హరిలాల్, డీఈ రూప, ఏఈ స్రవంతి, నాయకులు ఎండి. బాబు, ఫ్లైళ్ల ప్రవీన్, దయాకర్‌రెడ్డి, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

బీపీఈడీ, డీపీఈడీ పరీక్షా తేదీలు మార్పు

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 20: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల పరీక్షా తేదీలను మార్చినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26న డీఎస్సీ పరీక్ష జరుగనున్న నేపథ్యంలో ఆ రోజు నిర్వహించాల్సిన బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షలను వాయిదా వేసినట్లు చెప్పారు. ఈ పరీక్షలను తిరిగి వచ్చే నెల 19న నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

వివిధ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా సభ వొకేషనల్ కోర్స్ సెంటర్‌లో పలు కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫార్మసీ అసిస్టెంట్, హెల్త్‌కేర్ మల్టీపర్పస్ వర్కర్ (నర్స్ కోర్స్), ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, డయాలసిస్ అసిస్టెంట్ తదితర కోర్సుల్లో సర్టిఫికెట్ కోర్సును అందించనున్నట్లు పేర్కొన్నారు. డయాలసిస్ అసిస్టెంట్ కోర్సుకు కనీస అర్హత ఇంటర్మీడియట్, మిగిలిన కోర్సులకు కనీస అర్హత పదవ తరగతి అని వివరించారు. అన్ని వయసుల వారు ఈ కోర్సుల్లో చేరేందుకు అర్హులని చెప్పారు. ఈ కోర్సుల్లో చేరేందుకు ఈ నెల 31 వరకు అవకాశం ఉందన్నారు. ఇతర వివరాలకు 830903 7134, 6305895867 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

పౌర గ్రంథాలయాల్లో పోస్టులు భర్తీ చేయాలి

సుల్తానాబజార్, జూలై 20: పౌర గ్రంథాలయాల్లో లైబ్రేరియన్ పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ తెలంగాణ గ్రంథాలయ నిరుద్యోగ సంఘం కోరింది. శనివారం రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్‌ను స్టేట్ సెంట్రల్ లైబ్రరీలో కలిసి వారు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను ప్రకటిస్తున్న నేపథ్యంలో స్టేట్ సెంట్రల్ పబ్లిక్ లైబ్రరీ, సిటీ సెంట్రల్ పబ్లిక్ లైబ్రరీ,రీజినల్ పబ్లిక్ లైబ్రరీ,తాలుకా పబ్లిక్ లైబ్రరీ, మండల పబ్లిక్ లైబ్రరీ, విలేజ్ రిపబ్లిక్ లైబ్రరీల్లో ఖాళీగా ఉన్న గ్రేడ్-1, గ్రేడ్-2, గ్రేడ్- 3, గ్రేడ్- 4 పోస్టులను ప్రకటించాలని కోరినట్లు తెలిపారు. స్పందించిన చైర్మన్ రియాజ్ మాట్లాడుతూ.. ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి జాబ్ క్యాలెండర్‌లో నోటిఫికేషన్ ఇచ్చేవిధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జానయ్య, శంకర్, కట్టయ్య, సాయిలు, వైఎం గిరి, మాధవీలత,శ్రీనివాస్, చంద్రశేఖర్, ధన్‌రాజ్ ఉన్నారు.

అర్హులకు పథకాలు అందాలి:కలెక్టర్

మేడ్చల్, జులై 20: అర్హులైన ప్రతి కుటుంబానికి గృహజ్యోతి, మహాలక్ష్మి వంటి పథకాలు అందాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు అధికారులకు సూచించారు. శనివారం మేడ్చల్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. నమోదైన దరఖాస్తులను తనిఖీ చేశారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. దరఖాస్తు చేసుకునే ప్రక్రియలో పొరపాట్లను సరి చేసుకునేందుకు లబ్ధిదారులకు సహకరించాలని ఆయన సూచించారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలో జరుగుతున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొని, తల్లిదండ్రులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు చదువు ఎలా చెబుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠ్య, నోట్ పుస్తకాలు అందాయా అని అడిగారు. మధ్యాహ్న భోజనం నాణ్యవంతంగా ఉండాలని నిర్వాహకులకు సూచించారు. పలువురు తల్లిదండ్రులు ఈ సందర్భంగా టాయిలెట్లు, మధ్యాహ్న భోజనం పథకం సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. మరో మారు జరిగే సమావేశానికి హాజరవుతానని, అప్పటి వరకు సమస్యలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో దిలీప్‌కుమార్, డీఈవో విజయకుమారి, ఎంపీడీవో వసంత లక్ష్మి, తహసీల్దారు శైలజ, ఎండీవో వసంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొని విద్యార్థినితో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్, డీఈవో విజయకుమారి

మహిళా సాధికారతకు కృషి ప్రశంసనీయం

మహిళా సాధికారతకు మేడ్చల్ ఐటీఐ చేస్తున్న కృషి ప్రశంసనీయమని కలెక్టర్ గౌతమ్ కొనియాడారు. మేడ్చల్ పర్యటనలో భాగంగా ఆయన మేడ్చల్ ప్రభుత్వ ఐటీఐని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు పూర్వ ప్రిన్సిపాల్ శైలజ కోపా, డ్రాఫ్ట్స్ మెన్ సివిల్, ఎటక్ట్రిషియన్, ఎలక్ట్రానిక్స్, ఫిట్టర్, మెకానిక్ డీజిల్, మోటార్ మెకానిక్, టర్నర్, వెల్డర్ ట్రేడ్‌లలో అందిస్తున్న శిక్షణ, నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా అప్రెంటీస్ కన్వీనర్ మేడ్చల్ ఐటీఐ వ్యవహరిస్తుందని, ప్రతి ఏడాది 1800 మందికి పైగా ట్రైనీలు అప్రెంటీస్ షిప్ పూర్తి చేసుకుంటున్నారని తెలిపారు. ప్రావీణ్య స్కిల్ డెవలప్ మెంట్ వారు నిర్వహించిన స్కిల్స్ కాంపిటేషన్‌లో రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతిని సాధించినట్టు చెప్పారు. అలాగే ఐటీఐ నూతనంగా ప్రారంభిస్తున్న టైలరింగ్, ఫుడ్ టెక్నాలజీ ట్రేడ్‌లు గురించి తెలిపారు. ఫ్రూట్, వెజిటెబుల్ ప్రాసెసింగ్ యూనిట్ల గురించి కలెక్టర్‌కు అధికారులకు వివరించారు. అనంతరం కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ మహిళా సాధికారతకు అమలు చేస్తున్న కృషిని అభినందించారు. స్కిల్స్ కాంపీటేషన్‌లో ప్రతిభ చూపడాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ ప్రిన్సిపాల్ హనుమానాయక్, తాసిల్దారు శైలజ, ఉపాధి కల్పన అధికారి నిర్మల, అధికారులు, ఐటీఐ సిబ్బంది పాల్గొన్నారు.

పార్కుల అభివృద్ధికి కృషి

చర్లపల్లి, జూలై 20: చర్లపల్లి డివిజన్ పరిధిలో పార్కులను అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేయనున్నట్లు డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీలో సంబంధిత యూబీడీ అధికారి లోకేష్, సూపర్‌వైజర్ నరేశ్‌లతో కలిసి శనివారం డివిజన్‌లోని పార్కుల అభివృద్ధి, వనమహోత్సం కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో వనమహోత్సం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా పార్కులను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు సంరక్షించేందుకు అదనంగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు అన్నదానం

శామీర్‌పేట: మూడుచింతలపల్లి సర్పంచ్ జాము రవి పుట్టిన రోజుల సందర్భంగా మూడుచింతలపల్లి మండలం జగ్గంగూడలోని హోమ్ ఫర్ డిసెబుల్ ఆశ్రమంలో అనాథలకు అన్నదానం చేసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో రవి కుటుంబ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో సామూహిక అక్షరాభ్యాసం

అక్షరాభ్యాసం చేస్తున్న సీడీపీవో ఉదయశ్రీ, అంగన్‌వాడీ టీచర్లు

అక్షరాభ్యాసం చేయిస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

శామీర్‌పేట, జూలై 20: అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పోషకాహారం, విద్యను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీడీపీవో ఉదయశ్రీ అన్నారు. మూడుచింతలపల్లి మండల కేంద్రంలో అమ్మమాట అంగన్‌వాడీ బాటలో భాగంగా శనివారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ ప్రభుత్వం చిన్నారులు, తల్లిదండ్రులకు పోషకాహారంలో విద్యను అందించేందకు కృషి చేస్తుందన్నారు. రెండున్నర సంవత్సరాలు నిండిన ప్రతి చిన్నారిని అంన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటనర్సింహారెడ్డి, ఐసీడీఎస్ సీడీపీవో ఉదయశ్రీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శారధ, అంగన్‌వాడీ టీచర్లు ఎస్‌హెచ్‌జీ సభ్యులు, తల్లులు పాల్గొన్నారు.

ఉప్పల్: నాచారంలోని ఇందిరానగర్ అంగన్‌వాడీ కేంద్రంలో అమ్మమాట అంగన్‌వాడి బాట కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ హాజరై చిన్నారులచే అక్షరాభ్యాసం చేయించారు. చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ కృష్ణారెడ్డి, అల్వాల్ సీడీపీఓ స్వాతి, సూపర్ వైజర్ వెంకటరమణ, నాయకులు సాయిజెన్ శేఖర్, ముత్యంరెడ్డి, సంజన్న, చంద్రశేఖర్, ఆదిలక్ష్మి, రాజబాబు, టీచర్స్ స్వాతి, మాధవి, రమ, శశికళ, పూలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం...

పీర్జాదిగూడ, జూలై20: స్వచ్ఛ భారత్ మిషన్ ఫేజ్-2లో భాగంగా పీర్జాదిగూడ నగరపరిధిలోని ప్రజలకు మెరుగైన పాదిశు ధ్యం, వ్యర్థాల సేకరణ, పరిశుభ్రత అంది వ్వడానికి చర్యలు తీసుకుంటున్నామని మేయర్ జక్క వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం సఫాయి అప్నావో, బీమారి భగావో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉంటాయన్నారు. వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యర్థాల తొలగింపులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలుంటాయని సిబ్బందిని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్‌వో శ్రీనివాస్‌రెడ్డి, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ మురళి పాల్గొన్నారు.

చెట్టును ఢీ కొన్న స్కూల్ బస్సు తప్పిన ప్రమాదం

జవహర్‌నగర్, జులై 20: ప్రైవేటు పాఠశాలకు చెందిన ఓ స్కూల్ బస్సు ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి చెట్టు ను ఢీకొట్టింది. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని డంపింగ్‌యార్డ్ సమీపం లో స్వామి నారాయణ గురుకుల పాఠశాలకు చెందిన బస్సు ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి డ్రైవర్ బస్సును చెట్టును ఢీకొట్టగా విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. విద్యార్థులను సమీపంలోని హాస్పిటల్‌కు తరలించి వైద్య పరీక్షలు నిర్వహించగా ప్రమాదమేమి లేదని పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులను వివరణ అడగ్గా... ఫిర్యాదు అందలేదని తెలిపారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

జవహర్‌నగర్: దమ్మాయిగూడలో పేకాట ఆడు